# ధిక్కార నానీలు



Nāneelu Concerning Physically Challenged

గురజాడ శోభా పేరిందేవి

# ధిక్కార నానీలు

**(Nāneelu concerning Physically Challenged)**

**గురజాడ శోభా పేరిందేవి**

**కిరణ్ పబ్లికేషన్స్**

హైదరాబాద్

**2013**

**DHIKKARA NĀNEELU**

by

**Smt. Gurajada Shobha Perindevi**

© Poet

First Edition :
**2013**

Cover Design :

For Copies :
H.No. 1-1-719,
Street No. 9, Gandhi Nagar,
Hyderabad - 500 080.
Phone : 040 - 65979525

&

**All leading Book Shops**

Price : **Rs. 50/-**

D.T.P. & Lay-outs :
**Srinivas Moni**
Ph : 9291223136

Printed at :

Hyderabad



# అంకితం





ఆత్మవిశ్వాసానికి ప్రతిరూపాలై

నన్ను ఆశ్చర్యానందాలతో

ఉత్తేజపరిచిన గొప్ప వ్యక్తులు

అక్క

**శ్రీమతి ఉదయలక్ష్మి** కీ,

తమ్ముడు

**భవానీశంకర్** కూ,

ఆప్యాయంగా...

**- శోభ**

**Dr. N. Gopi,**
M.A. (Telugu), Ph.D
Professor of Telugu (Retd.,)
Former Vice-Chancellor
P.S. Telugu University
Former Dean Faculty of Arts
Osmania University
Hyderabad - 07

(Accredited by NAAC with FIVE Stars)

☎ Off : (040) 27682294
Res : (040) 27037585
Cell : 9391028496

# మమకార నానీలు

గురజాడ శోభాపేరిందేవి రచించిన 'ధిక్కార నానీలు' తెలుగు కవిత్వంలోనే ఒక అరుదైన సంఘటన. ఒక భావుకురాలు సంఘసేవిక అయితే, ఒక కరుణాళువు విద్యాధిక అయితే బహుశా ఇట్లాంటి అనుకోని సత్ఫర్యవసానాలు జరుగుతాయి. ఆమె ఇంతకు ముందు **'స్వీట్ 60'** అంటూ వయోధికులపైన 60 కథానికలు రాశారు. **'60 లో 20'** అంటూ వృద్ధాప్యంలో కూడా యువకుల్లా విజయాలు సాధిస్తున్న వృద్ధులను గురించిన వృత్తాంతాలతో ఓ బృహద్గ్రంథం ప్రచురించారు. 'స్వీట్ 60'ని ప్రముఖ రచయిత్రి బీనాదేవిగారు ఇంగ్లీషులోకి అనువదించారు.

ప్రస్తుతం **'తెలుగు కథానికల్లో వృద్ధాప్య సమస్య'** అనే అంశంపైన డా॥ జయరాములు గారి పర్యవేక్షణలో పిహెచ్.డి. సిద్ధాంత వ్యాసం రాసి త్వరలో ఉస్మానియా విశ్వవిద్యాలయానికి సమర్పించనున్నారు. శ్రీమతి శోభ అనాథాశ్రమాల్తో, వృద్ధాశ్రమాల్తో ప్రమేయమున్న పనులు చేస్తున్నారు. 'వికలాంగుల పిలుపు' అనే పత్రికకు అసోసియేట్ ఎడిటర్‌గా ఉన్నారు. అన్నట్టు 'అభినందన భవాని జీవితచరిత్ర'ను **'ఓటమిని ఓడించింది'** పేరుతో రాశారు.

వ్యక్తిత్వ వికాసానికి మణిపూసల్లాంటి రచనలు చేసిన శ్రీమతి శోభ ఇప్పుడు హఠాత్తుగా నానీలు రాస్తారనీ ఆమెకూ తెలియదు. రాసి నాకు చూపించినప్పుడు నేనూ ఆనందాశ్చర్యాలకు గురయ్యాను. కథ, కవిత, వ్యాసం,

నాటకం ఇలా పలు ప్రక్రియల్లో చేయితిరిగిన ప్రజ్ఞాశాలి శ్రీమతి శోభ. ఇటువంటి నేపథ్యం నుంచి ఆమె ఆర్ద్రమైన నానీలను వెదజల్లారు. ఆర్ద్రమే కాదు ఆత్మవిశ్వాసాన్ని ప్రోదిచేసే ముత్యాల జల్లులను కురిపించారు. కవితాత్మకంగా, కరుణాత్మకంగా, వీరరసాత్మకంగా అనుభవసమన్వితంగా నానీలను రచించి ఆ రూపప్రక్రియను సుసంపన్నం చేశారు. నిగర్వం స్వభావంగా, నిరాడంబరత అనుభావంగా ఉండే సోదరిమణి శ్రీమతి శోభాపేరిందేవిని ఈ సందర్భంగా హృదయపూర్వకంగా అభినందిస్తున్నాను.

శ్రీమతి శోభ రాసిన నానీలను విశ్లేషిస్తే అదో పెద్ద గ్రంథమౌతుంది. నేను ఆ పని పెట్టుకోవటం లేదు. కాని రెండు నానీలను మాత్రం ఉదాహరిస్తాను.

*"కుంటివాళ్ళతో*
*పేచీ ఏముంది*
*కుంఠిత మనస్కులతోనే*
*ఇబ్బంది"* ఇది తొలి నానీ.

ఇక చివరిది–

*"వీరుడెక్కడో లేడు*
*ఇక్కడే ఉన్నాడు.*
*వైకల్యంతో*
*పోరాడుతున్నాడు"*

ఆద్యంతాల మధ్యన ఉన్న నూటికి పైగా నానీలో అగాధమైన, విశాలమైన, యాతనాయుతమైన, ప్రకాశవంతమైన జీవితం ఉంది. శ్రీమతి శోభ ఏదిచెప్పినా శిల్పపరంగా, భావపరంగా, భాషాపరంగా ఒక సముచితమైన స్థాయిలో చెప్పారు. సంవేదన, నిజాయితి ఆమె అక్షరాలకు మూల ధాతువులుగా ఉన్నాయి.

శ్రీమతి శోభకు మరోసారి ఆశీరభినందనలు.

**– డా॥ ఎన్. గోపి**

కుంటివాళ్ళతో
పేచీ ఏముంది
కుంఠిత మనస్కులతోనే
ఇబ్బంది

నా కళ్ళల్లో
చీకటి ఉండొచ్చు గాక
కాని
మనసు నిండా వెలుగే!

నన్ను చూసి
జాలి పడకండి ప్లీజ్!
నాక్కావలసింది
సహస్పందన!

నాపై జాలిపడ్డారా
అంతే!
జలపాతం లాగా
కొండమీంచి దూకేస్తా!

కన్నీళ్ళే కాదు
చెట్టు ఆకులు
రాల్చినా ఒప్పుకోను
సానుభూతి నాకసహ్యం

అంధత్వంలో
ఆత్మవిశ్వాసమే మెరుపు
గోరంత దీపం
కొండంత వెలుగు

నువ్వుంటే చాలు
బతకాలనిపిస్తుంది
కుంటికాల్తో
ఉరకాలనిపిస్తుంది.

సముద్ర కెరటం
మాకాదర్శం
విరిగిపడినా
మళ్ళీ లేస్తుంది.

అతడు కథల్లో
ఓటమిని ఓడించాడు.
వికలాంగుడు
నిజజీవితంలో!

**End of Preview.**

**Rest of the book can be read @**

**http://kinige.com/kbook.php?id=1569**

* * *